కొన్నాళ్ళకు మంగమ్మకొడుకు పెద్దపరీక్షలై డిప్యూటీకలెక్టరుహోదాను వచ్చాడు—క్రిమం యెక్కువ-లంచగొండికాడు- పైలావచ్చీసుమీా దవున్నాడు— ఎటుచూచిన వెలిగిపోతున్నది ప్రభ. అందరు మంగమ్మనాశ్రియించేవారే- పెద్దింటిపిల్లనుకొడుక్కు చేసింది - వచ్చేచుట్టాలు పోయేచుట్టాలు- ప్రతివాళ్ళకు సలహాదారు మంగమ్మే- చివరకు రంగూనుంచి మంగమ్మ మొగుడు ఓడదిగాడు-కొడుకల్ళి కారుమీాదతీసుకొచ్చాడు- మచ్చమాయ కేమవుతుంది.

---

# ఆడదాని వూసులేకుండా.

కవి కొండల వెంకటరావు.గారు.

"నూతన యుగాదిని వ్రాయడానికి దొరకపుచ్చుకునే నీయొక్క కలం పోకడవుండే అదితాతలనాటి పాతఫక్కీని కాకుండా ఏదోకొత్తపుంతతొక్కాలోయి" అన్నాడు చదివేమిత్రుడు చండశాసనుడు. అంటే ఆపద్ధతి కాస్తంత చూపిస్తే అల్లుకు పోతానన్నాడు వ్రాసే మొండితల బసవన్న. "ఈదాకా వ్రాసేసిన ప్రబంధాల్లోనేకాదు, కథల్లోనేకాదు, గేయల్లోనే కాదు, అన్నింటా కామినీ గోష్ఠి తలపుచ్చిన కుక్కఅఱపులా వినవస్తూవచ్చింది. ఈపైనుంచి అలాంటి శబ్దం వినబడకుండా అలాంటిరూపం కనబడకుండా ఒకటేదైనా వ్రాసి నూతన శకారంభంగావించాలని నాయొక్క అభిప్రాయం, నాఅభిప్రాయం అంటే తెలుసునా నీకు? బహుజనాభిప్రాయం అన్నమాట. అందులోనూ నారీ జనాభిప్రాయం అన్నమాట. వాళ్లుకూడా అక్కడక్కడ అనుకోవడం వింటూవచ్చాను." అన్నాడు చండశాసనుడు. ఆమాటకు మొండితల బసవన్న "ఆడదాని వూసురాకుండా" ఒకకథ వ్రాయమంటావు. అంతేనా! ఆకథలో సారస్వతంలో ఒక నూతన యుగము ప్రారంభించినట్లుంటుంది అంటావ్" అన్నాడు. మిత్రుడు "ఊఁమతే. ఎందాకావ్రాశావు? ఏం! కుదిరిందా ఆలోచన? అన్నాడు.

అంతకుముందే వ్రాసేసేను వ్రాయసగాడు— "చూడు!" అన్నాడు. "కందర్పుడికి కాకిరూపిచ్చాను" అన్నాడు. "శరీరం లేనివాడికి ఏరూపం ఇస్తేనేమి కాకిరూప మిచ్చాను." అన్నాడు. "మన్మథుడు కాకిఅయితే, కాకిని చిలకతన మీాదెక్కించుకోదుకదా అంచేత కాకిరూపం పొందిన మన్మథుడు చెట్టుమీాద వాలి చెట్టుమీాదే వుండి చెట్టుమీాదే 'కాకాకా!' అని అఱవాల. కాకి అఱిస్తే చెట్లుచిగిరించవు. కోకిల అఱిస్తే చిగిరిస్తాయిగాని. అంచేత ఆచెట్టు ఆకులు రాల్చిరాల్చి మోడై ఒంటిగా ఉండిపోయి యుంటుంది కొన్నాళ్లకు. చెట్టుమోడుగా వుంటే మలయమారుతము రాదు. ఏదో వెఱ్ఱిగాలి వేస్తుంది ఆవిగా. మఱిన్నీ మఱిన్నీ ఆలాగే అంతా పెద్దసహారా యెడారిగా వుండిపోతుంది. ఆయెడారిలో ఆవొక్కమోడూ ఆవొక్కమోడుమీాద ఆవొక్కటిమొద్దు మాలకాకి రూపుగొన్న మదనో మన్మథోమారః-ఇత్యమరః మన్మథుడూ వుండి యింకా బుగ్గిఅవుతూ వున్నట్టు ప్రచండమార్తాండుడికిర్రింద కాకాకా అంటూవుంటాడు. తాగ

డానికి నీళ్ళులేకుండా కాదుమరీ ? ”- అన్నాడు.

“ అవునుమరి కాదుమరీ ! ” అన్నాడు చండశాసనుడు, బొబ్బిలి పాటలో బళాబళీఅన్నట్టు.

“ దాంతో రతిచచ్చింది ” అన్నాడు వ్రాసింది చదువుతూ వ్రాయసగాడు. “రతిఅంటే ఆడది కాదుకదా ? వ్రతభంగంకానీకు. ” అన్నాడుమిత్రుడు. “రతిఅంటే ఆడది కాదు. అదిఒకానొక కార్యంపేరు. ” అన్నాడు వ్రాయసగాడు. “ఆలాగా! ఆసిపీళ్ళ తల్లిసిగతెఱుగ! శరీరంలేనిమగ మన్మధుడికి ఏలాగైతే అపురూపమైన రూపంయిచ్చి ‘కంతుజయంతవసంతు’ అని పేర్లెరో కార్యం పేరిటిశబ్దానికి కళ్ళెట్టి ముక్కెట్టి గడ్డంకిందబెల్లం పెట్టి.—” అని మిత్రుడంటూంటే వ్రాయసగాడు “పప్పెట్టి బువ్వెట్టి, చేతిపాదూగునా బాహుమూలంలో కంటా కితకితలెట్టి—” అని కథకుడు అ టూంటే “ఆసి ఏళ్ళీంటఒటారంగాను ఎంచక్కటి శబ్దాన్ని మతిమాలినస్త్రీగాచేసి వియోగం కల్పించారూ! ” అని మిత్రుడన్నాడు.

వ్రాయసగాడు “అట్టే స్త్రీఅనే శబ్దాన్ని రానీకుమరి— పొరబాటున కథలోపడిందా అంటే ఊకకారంభం వానాకాలవిద్యారంభంఅయిపోతుంది ” అని మిత్రునికాషన్ఇచ్చికామోష్గావించాడు.

మిత్రుడు లోలోపలే “పిడికుట్రగూల! ఆడదానిప్రాసులేకుండా కథవ్రాయగలుగుతున్నాడు! పిడికుట్రగూల!” అని విస్తుపోదొడగేడు.

“గుంటనక్క అఱచింది” అని చదివేడు వ్రాయసగాడు. అంతకంటె వంటలక్క అంటేమేలేమో” అన్నాడు మిత్రుడు. “ఓహో మొత్తంమీద సైంధవులడ్డుగాడిలాగున్నావే? ఏలాగో స్త్రీపాత్రను నాకుతెలీకుండా నాబుఱ్ఱకెక్కించేటట్టున్నావు— చావుతరువాత అనుకరణంగుంటనక్క అఱపుగాని వంటలక్క అఱపుగాదు. మనంచస్తే మనవంటలక్కలు మఱోయిల్లు చూచుకుంటారు. గుంటనక్కలు వదలిపెట్టవు.” అన్నాడు వ్రాయసగాడు. “అంటే రతియొక్క మారణహోమం అయిన వెంటనే సహారా యెడారి రుద్రభూమిగా కూడా పరిణమించి, పైనిమాలకాకి కాకాకాలు చుట్టూవరళ్ళ పరువుభ్యాతప్ప వేతేరాగం, తాళం, నృత్యం, అభినయం, హావం భావం, హాసం, వేసం, రంభాద్యప్సరసోగణవిలాసంలేదు అన్నమాట. అదేనా నీభావం” అని అడిగేడు మిత్రుడు. “గ్రహించేవే యిప్పటికైనా” అన్నాడు వ్రాయసగాడు.

“ అబ్బ తలకాయ నొప్పిఎత్తుతోందోయి ! కాస్తంత అలాతిరిగి వచ్చి మళ్ళీ కథలోపడదాం రా!” అన్నాడు మిత్రుడు.—అలామధ్యలో వెడితేకథ పాకుడు తెగిపోతుందిరాబాబా! నేనురాను” అన్నాడు వ్రాయసగాడు.

ఏలాగైతేం కాయితాలక్కడ పడేయింది వ్రాయసగాణ్ణి చెయ్యిపట్టుకుని లాక్కుపోయేడు“కాస్సేపు తిరిగివద్దా” మంటూమిత్రుడు.

... ... ...

వెళుతూవున్నారు ఇద్దఱూ రోడ్డమ్మట అవీయివీచూస్తూ. బయ్యిమని విజ్ విజ్ విజ్ విర్ విర్ మని ఒక మోటారుకారు వాళ్ళిద్దరికీఎదురై వాళ్ళపక్కనుంచిపోయింది. అందులో ఒకమ్మాయి కూర్చుంది. మంచికళ్ళు ఆ అమ్మాయివి. స్త్రీజాతి గుణగణాల్లో నూటికి ఎనభైయోవంతుగా అందం అనే గుణమే అమరివుండే పదారేళ్ళ పడుచుపిల్ల. టకీమని చిత్రంగా చూచింది.

చూచింది అంటే ఆచూపుల్లో ఎదరచూపులెలాగన్నా కలిసిపోకమానవు—రెప్పలురెపంలు మఱికొంచెం మఱికొంచెం పొడుగ్గా తలపై

డుగ్రికలంత వుండివుంటే ముళ్ళకిపోవలసిందే! అందుకే కనురెప్పలు అంత ఎదుగూబొదుగూలేని అంగుళంలో దశాంశహ్వాన్వాలుగాపెట్టి వాటిచాటువచ్చేమాయదారిచూపులు మైళ్ళకొద్ది ప్రసరింపజేసినా యిబ్బందిలేకుండా వుండేటట్టు చేశాడుసృష్టికర్త.

కారుస్పీడ్‌లో తగ్గకుండా వెళ్లిపోయింది. రచయితఅన్నాడు "వండర్‌ఫుల్ బ్యూటీ!"అన్నాడు. చండశాసనుడు "అదేకూడనిపని!" అనివెనక్కిచూశాడు. వాడికళ్ళల్లో కారుదుమ్ముకొట్టి కళ్ళుకప్పడిపోయినవి, "మళ్ళీవెనుకకుచూశే"వన్నాడు రచయిత. "కారునెంబరుకోసం" అన్నాడు చండశాసనుడు. "ఏం? ప్రోసికూట్ చేస్తావా ఆకార్ ఓనర్ని నీకళ్ళలో కలాదుమ్ముకొట్టింది" అని అడిగేడు రచయిత. "అదికాదు ఆకారును బట్టి ఆపిల్లను ఆనవాలుబట్టి నీ వేకాకిగా కారులో తిరగడానికి కారణంఏమిటి?" అని అడుగుతాను అన్నాడు చండశాసనుడు. రచయిత "మన్మథుడుకాకిరూపుదాల్చిన తరువాత నేనే కాకినిగాక ఏమౌతాను?" అని చెప్పేస్తుందిఅన్నాడు. "చెప్పేస్తుందీ?" "చెప్పేస్తుంది!"

"నీకథ అప్పుడే ఆమె చదివినట్టుగానే డబ్బాలుకొడుతున్నావు. "ఈపాటికి చదివివుంటుంది." "మాయింటికేనాఏమిటి వెడుతూవున్నది"అన్నాడు. చండశాసనుడు "ఆ! మాయింటికే" అన్నాడురచయిత.

"మీయింటికిప్పుడు వెడుతూ నీకథయిప్పుడు చదువుతూ ఆపైనుంచి ఏకాకిగా తిరిగా గాని అంతకుముందునుంచీఎందుకు ఏకాకిగా తిరగడం" అని అడిగేడు విషమప్రశ్నగా చండశాసనుడు.

"ఆభావంనాకు చెప్పిందే ఆపిల్ల" అన్నాడు రచయిత. "అయితేనేనుకాను?" అన్నాడు మిత్రుడు. "నీ మొహంనీవు నన్ను ఇన్‌స్పైరుచేయడం కూడాను" అన్నాడు రచయిత. "అంత అందమైనపిల్ల వెళ్లి వెళ్లి మన్మథుడు మాలకాకిగాచేస్తుందీ అంటేనేను నమ్మను" అన్నాడు మిత్రుడు, "నా ముందువాడుమాలకాకి "అదిగోయి" అన్నాడు రచయిత. "దానిమీద వ్రాసేవా యీకథంతా?" "ఊఁ"

"ఆడదానియూసులేని యీకథక్కూడా బ్యాక్‌గ్రౌండులో అందమైన ఆడది ఒక్కర్తెవుంది అన్నమాటే" అన్నాడుమిత్రుడు. "అదిలేందేదీకథా వుండదనుకో" అన్నాడు రచయిత. "అయితే సహారాయెడారి రుద్రభూమిఅయి ఆపైని మళ్ళీ నందనవనం అయిందా!" అని అడిగేడుమిత్రుడు. "ఆకథలో ఇంకా నందనవనంగిందన వసంరాదు. అకాకిరూపుదాల్చిన మన్మథుడు ఆఁ అని దీర్ఘం కూడా తీయలేనంత దప్పికగొన్నవాడై కుంభూ "కకక్" అని కంఠమ్ముడి ఇగుడుకుపోయి గతిస్తాడు." "పాపం!"

---



**Wanted :**—Royal or Demy size good Printing Wharfedale Machine fitted with flyers etc., complete with accessories and a Paper Cutting Machine also.

**For Sale :**—One Demy Folio "HADDON SAFETY MODEL" Platen Printing Machine with Paper delivery, Power fixture & Imperession Brakes etc, arrangements in perfect working order.

*Apply to* :—**RANGA & CO.**, ***Printers***, **COCANADA.**